# తెలంగాణ కానుక

www.telanganakanuka.com RNI NO:TELTEL/2023/85625 తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | ఆదివారం | 01-03-2026 | సంపుటి : 4 | సంచిక: 59 | పేజీలు: 8 | వెల: రూ.4


## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

### పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా

మిగతా 2వ పేజీలో

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

- ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్దతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్ల క్లియర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని

మిగతా 3వ పేజీలో

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం
- కాకినాడ ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

మిగతా 3వ పేజీలో

## శారద పీఠం భూములు కొనసాగింపు

- జలమండలికి కేటాయింపులు రద్దు
- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు

మిగతా 3వ పేజీలో

## భీకర యుద్ధం

- ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు
- ప్రతిదాడులకు దిగిన ఇరాన్






**టెలిఅవీవ్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్ల వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్‌అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్‌అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్‌అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇజ్రాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది.

మిగతా 2వ పేజీలో

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



మిగతా 2వ పేజీలో



## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

- కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర
- ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ
- తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర

మిగతా 3వ పేజీలో

## బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం

### 20 మంది మృతి

- పేలుడు ఘటనలో పలువురికి గాయాయాలు
- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కీ.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లతో అదుపులోకి మంటలు



**కాకినాడ, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

మిగతా 3వ పేజీలో

### విశాఖ శారదాపీఠం ఆలయం

## కూల్చివేస్తే అడ్డుకుంటాం

- చట్టబద్దంగా కేటాయించిన రెడెకరాలు లాగేసుకుంటారా
- దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు
- కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో

మిగతా 3వ పేజీలో

### టీచర్ల జీతలు

## తగ్గించాలని సూచిస్తారా

- ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు

మిగతా 3వ పేజీలో

### వికారాబాద్‌లో విషాద ఘటన

## ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్



**వికారాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డుగా పనిచేసి ఆరేళ్ల క్రితం మరణించాడు. అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా

మిగతా 3వ పేజీలో

# చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధిం చాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

## బాణాసంచా ప్రమాద ఘటనపై జగన్ దగ్భ్రాంతి



**అమరావతి, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత విషాదకరమన్న వైఎస్ జగన్.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్.జగన్ ఆవేదన వ్య క్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు ఘటనలో పలువురు కార్మికులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలని వైఎస్ జగన్ సూచించారు.



# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# యుద్ధమేఘాలు



**మొదటిపేజీ తరువాత:** అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది.

# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

## పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు



**మొదటిపేజీ తరువాత** కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం
- కాకినాడ ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనపై సిఎం దగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 23కి చేరింది. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

## నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

CMYK CMYK

### విశాఖ శారదాపీఠం ఆలయం

# కూల్చివేస్తే అడ్డుకుంటాం



**మొదటిపేజీ తరువాత** :మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు.

### వికారాబాద్‌లో విషాద ఘటన

# ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

**మొదటిపేజీ తరువాత:** ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బలిజ దివ్య మృతదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రియమైన అమ్మ, నా కుటుంబసభ్యులు నేను ఇటువంటి నిర్ణయం తీసుకున్నందుకు నన్ను క్షమించండి. నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నా. అమ్మా.. నీకు నేను భారం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నా. నాన్న ఉంటే బాగుండే అమ్మ. నాన్న లేనందుకే నీకు ఇన్ని కష్టాలు. నన్ను క్షమించు అమ్మా' అని అందులో రాసి ఉంది. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బలిజ దివ్య ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### టీచరల్ జీతలు

# తగ్గించాలని సూచిస్తారా



**మొదటిపేజీ తరువాత** : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా.. అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు

# బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం



**మొదటిపేజీ తరువాత :** ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

# శారద పీఠం భూములు కొనసాగింపు

- జలమండలికి కేటాయింపులు రద్దు
- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**మొదటిపేజీ తరువాత:** ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

- కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర
- ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ
- తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర




**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ:** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటిఫ÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం.

దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించ గలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది.

# ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు



**మొదటిపేజీ తరువాత:** అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్ధిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది..

# నీటి సమస్య లేకుండా చర్యలు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్య తీసుకోవాలని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి డీజీఎం జవహర్ అలీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు.శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కిస్మత్పూర్, బండ్లగూడ, హైదర్ షాకోట్ లో జలమండలి డీజీఎం జవహర్ అలీ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో పాత గ్రామాలు, కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా నీటిని అందించాలని జలమండలి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నాయకులు గోకరి సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సాయి మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



**మహేశ్వరం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం జైత్వారం గ్రామానికి చెందిన బైరు సుదర్శన్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో గా నిధులు నిర్వహిస్తున్న ఆయన జన్మదిన సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డికి శాల్వాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ ఉండాలని భగవంతుని వేడుకుంటున్నట్టుగా తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. ఓర్సు వెంకటేష్, ఇటీకాల ముత్యం రెడ్డి, అయిల్లా దేవేందర్ గౌడ్, ఎర్రబైరు విష్ణు వర్ధన్ రెడ్డి, ఓర్సు శ్రీను, అయిల్లా రాము గౌడ్, బైరు రామ్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్షర హై స్కూల్ లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




**తాండూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** దేశంలోని ప్రముఖ శాస్త్రీయ సంస్థలు ఇస్రో, డిఆర్డిఓ, ఏఈఎస్ఐ,టివర్క్స్ సంయూక్తంగా విజ్ఞాన్ వైభవ్ 2.0 ఇండియన్ లెవల్ సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ఘనంగా నిర్వహించారు.తొలి భారతీయుడు శుభంశుశుక్ల హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్ట్ లో జిల్లా తరపున అక్షర హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులు ఆదితి, సంజన వైష్ణవ్ పాల్గొన్నారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోదనా మనోభావం, ఆవిష్కరణత్మక ఆలోచన లను పెంపోందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్ లో అక్షర విద్యార్థులు ప్రతిభ చాటుతారని అకాంక్షించారు. విద్యార్థులు విజయం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# డా గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఘనంగా సన్మానం



**ఖమ్మం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి నేలకొండపల్లి లో ముజ్జుగూడెం రోడ్డులో గల బౌద్ధ స్తూపంలో బీహార్ రాష్ట్రం బుద్ధగయకు చెందిన బౌద్ధ బిక్షువు బుద్ధభూమి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది బుద్ధుడు యొక్క చరిత్ర బౌద్ధ స్తూపం యొక్క చరిత్ర దివ్య మూర్తి అనర్గళంగా చెప్పడాన్ని చూసి ఈ సన్మానం చేస్తున్నట్లు బౌద్ధ భిక్షువు బుద్ధ భూమి తెలియజేశారు దివ్యమూర్తి లాంటి వ్యక్తులు సమాజానికి అవసరమని బౌద్ధ బిక్షువు తెలియజేశారు ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు ఇప్పటివరకు తనకు 121 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు ఈ సన్మాన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు రిహాబిలేషన్ ఆఫ్ బుద్ధ సొసైటీ వ్యవస్థాపకులు కట్టుకోల వెంకటేశ్వర్లు వడ్లమూడి శ్రీనివాసరావు పగిడి కత్తుల శ్రీనివాసరావు బద్రి రాకేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దుర్గయ్య కు నివాళులు అర్పించిన

## సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి.



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తలాపూర్ మండలం మాజీ సాయం కార్యదర్శి దళిత కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ దుర్గయ్య గారి మృతదేహానికి నేడు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ గార్లు పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేసి వారి మృతి పార్టీకి మరియు వారి కుటుంబానికి ప్రజలకు తీరని లోటని, తండ్రి నుండి వారసత్వంగా పార్టీలో పనిచేసే అనేక పదవులను అనుభవించి నిత్యం పేద ప్రజల కోసం సాయపడేవాడని, దుర్గయ్య గారి మృతితో పేద ప్రజలకు తీరని నష్టమని అలాంటి మంచి మనిషిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. స్మశాన వాటిక కు పేదవాళ్లు వస్తే అది తక్కువ ఖర్చులతో దాహన సంస్కారాలను చేసి ప్రజల దగ్గర ఎలాంటి ఆర్థిక ఇబ్బందులను గురి చేయకపోయేవాడని చుట్టుపక్కల వాళ్లందరూ దుర్గయ్య పై మంచి అభిప్రాయం ఉండేదని అలాంటి వ్యక్తి ఆరోగ్యం పైన శ్రద్ధ చూపకపోవడం వల్ల అనారోగ్యంతో మృతి చెందడం తీరని బాధని వారికి వారి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి,సాయిలు గౌడ్,ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,బాబు యువజన కార్యదర్శి వెంకటేష్ సిపిఐ నాయకులు సాధనంద్, నర్సింహారెడ్డి, సాయిలు, వెంకటేష్,సహదేవ రెడ్డి,మహిళా సమాఖ్య అధ్యక్షులు హైమావతి, సత్యవతి, మహేశ్వరి,డేనియల్, నర్సయ్య,యదన్న,రవి,నాగేష్,శ్రీనివాస్ చారి,శ్రీనివాస్ ల తో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నాం



**కందుకూరు, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ప్రజాపాలనలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మహేశ్వరం, కందుకూరు మండలాలు సహా కోర్ ( ఓ ఆర్ ఆర్ – కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)లో పట్టా భూములు సైతం నిషేధిత జాబితాలో చేర్చారని కేఎల్ఆర్ దృష్టికి రైతులు తెచ్చారు. దీనిపై స్పందించిన లక్ష్మారెడ్డి... పట్టా భూముల అన్నదాతలు అధైర్యపడొద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరిచేస్తున్నామని చెప్పారు. నాడు బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, భూదాన్, కోర్టు పరిధిలో ఉన్న భూములను సైతం ధరణి పేరుతో దోచుకుని లే-అవుట్లు చేసి అమ్ముకున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు కిచెన్న. (ఐజిఆర్ఎస్) (ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) లో ఉన్న భూములు మాత్రమే 22ఏ చేర్చటం జరిగిందని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులతో పట్టా భూములు 22ఏ లో చేరితే రికార్డులను తనిఖీ చేసి వెంటనే సరిచేస్తామని రెవెన్యూశాఖ తెలిపింది. ప్రజాపాలనలో రైతులు, పేదలు, ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అండగా ఉంటామని... అన్యాయం జరగదని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.పట్టా భూములను 22ఏ, నిషేధిత జాబితాలో చేర్చితే మహేశ్వరం, కందుకూరు మండలాల రైతులు మా కార్యాలయంలో సంప్రదించాలని సిబ్బంది కోరారు. కేఎల్ఆర్ ఆదేశాల మేరకు రైతుల ఇబ్బందులను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# పెద్దపులి నాగారం హైస్కూల్లో 'సైన్స్ డే' వేడుకలు

## విద్యార్థుల ప్రయోగాల ప్రదర్శన అమోఘం వెంకటయ్య గౌడ్



**మహేశ్వరం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ..?స్థానిక మాగ్నెట్ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ 'సైన్స్ ఎగ్జిబిషన్' సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి రూపొందించిన వివిధ రకాల సైన్స్ మోడల్స్ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ "నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, వినూత్న ఆలోచనలను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అమోఘం," అని కొనియాడారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై విద్యార్థులు పట్టు సాధించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ?పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్.. మాట్లాడుతూ.. విద్యార్థులు ఎవరి సహాయం లేకుండా స్వతహాగా రకరకాల సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించడం వారి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుందన్నారు. సౌరశక్తి, పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్, వ్యర్థాల నిర్వహణ, డార్క్ రూమ్ వంటి అంశాలపై విద్యార్థులు చేసిన ఎక్స్పరిమెంట్లు, వాటిని సందర్శకులకు వారు వివరించిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచిందని ఆయన వివరించారు. తల్లిదండ్రుల హర్షం ప్రతి ఏటా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం మాగ్నెట్ పాఠశాల ఇలాంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టడంలో ఎప్పుడూ ముందుం టుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సమావేశం




**ఖమ్మం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సమావేశం స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు కార్యదర్శి వి వీరాచారి సమక్షంలో జరిగింది ఈ సమావేశమునకు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న ప్రముఖ న్యాయవాది మేకల సుగుణరావు అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శి వెంకట్రావు నటరాజు సూర్యాపేట జిల్లా కార్యదర్శి రాజేందర్ రాజబాబు రెడ్డి హాజరైనారు ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల చట్టపరమైన గుర్తింపు కొరకు ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పనిచేయాలని తెలియజేశారు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీవో నెంబర్ 429,428 లను యధావిధిగా అమలుపరిచి అంతకుముందు 75 శాతం ట్రైనింగు పూర్తి చేయడం జరిగింది మిగిలిన 25% సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి చట్టపరమైన వైద్యం చేసుకొనుటకు ప్రభుత్వపరమైనటువంటి సర్టిఫికెట్ ఇప్పించాలని కోరడమైనది లేని పరిస్థితులలో మేము కూడా ఉద్యమాలు మరి పోరాటాలు చేయవలసిన అవసరం వస్తుందని ఎన్నో కుటుంబాలు ఇదే వృత్తిమీద ఆధారపడి తమ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు అందువల్ల దయచేసి మా విన్నపాన్ని గుర్తించి తప్పక అమలుపరుస్తారని ఈ 25వ మహాసభ సందర్భంగా తెలిపారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు వీటి దాసు గౌరవ సలహాదారులు ఎం రఘు టౌన్ అధ్యక్షుడు సోమశేఖర్ అర్బన్ మండల కార్యదర్శి అమృతరావు కోశాధికారి గౌరవాధ్యక్షులు లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహప్రవేశం ముఖ్య అతిథిగా డాక్టర్ తీగల అనిత రెడ్డి.



**మహేశ్వరం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** మహేశ్వరం మండలం పరిధిలోని నల్లచెరువు తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ,పేదలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య, గుల్లారి రాజు, చిన్న తుప్పర సర్పంచ్, కాట్రావత్ పంత్య నాయక్ (కాంటెస్ట్ సర్పంచ్),కాట్రావత్ అర్చాన్ శాంతి నాయక్ (ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఽ 6వ వార్డు సభ్యులు),పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్,నేనవత్ శ్రీను,విట్టల్ నరసింహ నాయక్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ శ్రేణులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కందుకూర్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు



**కందుకూరు, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** విజిబుల్ మరియు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కందుకూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ను కందుకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.సీతారాం సందర్శించారు.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఇన్స్పెక్టర్,విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందితే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని,విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకొని కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు.అలాగే,సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మంచి పౌరులుగా ఎదగాలని,పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధి మరియు భద్రతకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జల్ పల్లి గ్రామంలో నిషేధిత జాబితా లో ఉన్న ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై బాలాపూర్ మండల్ ఎమ్మార్వో కి ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం



**బాలాపూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ జల్ పల్లి డివిజన్ 65 జిహెచ్ఎంసి లో ఎలాంటి అనుమతులు లేకుండా సర్వేనెంబర్ 62 64 65 66 సర్వే నెంబర్లలో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలు చేస్తున్న తుమ్మల పృథ్వీరాజ్ తన అనుచరులతో కలిసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడు అని జల్ పల్లి డివిజన్ 65 ఎంఆర్పిఎస్ నాయకులు బాలాపూర్ మండల్ ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో ఇంద్ర దేవి వెంటనే అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంటనే వాటిని తొలగిస్తామని ఎమ్మార్పిఎస్ నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాంజాల దేవేందర్ జిహెచ్ఎంసి డివిజన్ 65 ఇంచార్జ్ యంజల శివకుమార్ మండల్ సీనియర్ నాయకులు ఆదిల్లా అమ్రిష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

## మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

CMYK CMYK

## ద గ్లోబల్ స్కూల్ లో ఘనంగా.. జాతీయ విజ్ఞాన దినోత్సవం



**తాండూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** వికారాబాద్ జిల్లా రావులపల్లి ద గ్లోబల్ స్కూల్ లో..జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల ఎగజిబిట్లని ప్రదర్శించి చక్కగా వివరించారు. ఈ సందర్బంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గోవింద్ మాట్లాడుతూ.. సి వి రామన్ గురించి వివరించారు.ప్రతి విద్యార్థి సైన్స్ లో రాణించాలని,నిజ జీవితంలో సైన్స్ ప్రా ముఖ్యతను తెలియజేశారు. సైన్స్ లో ఎవరూ చేయలేని సాహసాలను సి వి రామన్ కనుగొని నిరూపించారని తెలిపారు.ప్రపంచ దేశాలలో భారత్ ని శక్తివంతంగా నిలిపే ప్రయోగాలను చేసారని అన్నారు.ప్రస్తుత కాలంలో మూఢనమ్మకాలను విస్మరించి సైన్స్ పరంగా అలోచించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులు అందజేసిన : పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**కూకట్పల్లి, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 52 మంది లబ్ధిదారులకు 52,06,032/- యాభై రెండు లక్షల ఆరు వేల ముప్పై రెండు రూపాయల ఆర్థిక సహాయాన్ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గార్లు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందచేసిన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న షాషబుద్దీన్ ఖాన్



**మహేశ్వరం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. 5వ వార్డు మెంబర్ షాషబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ... వార్డు సభ్యులకు మాట ఇచ్చిన ప్రకారంగా సొంత ఖర్చులతో వార్డులో ప్రతి గల్లీలో ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు.. 5వ వార్డుకు సంబంధించి ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని తెలియజేశారు తమ దృష్టికి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని పంపించి డ్రైనేజీ సమస్యలు కానీ లైటింగ్ సమస్యలు కానీ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు వార్డు సభ్యులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు మరియు సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు వార్డు సభ్యులందరూ షాహబుద్దీన్ ఖాన్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వార్డు సభ్యులు కోరారు

## శ్యామల దేవి కళాశాలలో.. "అర్థ మంథనం" ఇంటర్ -కాలేజియేట్ క్విజ్





**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** శ్రీమతి ఎ. శ్యామల దేవి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురా లోని కళాశాలలో ఆర్థిక విధానాలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పరిణామాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో -2026 కేంద్ర బడ్జెట్ పై ఇంటర్ -కాలేజియేట్ క్విజ్ పోటీ అయిన "అర్థ మంథనం"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు కీలకమైన బడ్జెట్ ముఖ్యాంశాలు మరియు జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసనీయమైన అవగాహనను ప్రదర్శించారు.
ఈ క్విజ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాఘవేంద్రరావు నిర్వహించారు. విశ్లేషణాత్మక ఆలోచన, జట్టుకృషి మరియు సమాచార చర్చను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ రౌండ్ల ద్వారా పాల్గొనేవారిని నిమగ్నం చేశారు.శ్రీమతి బి. లావణ్య కుమారి, ప్రిన్సిపాల్ ఈ చొరవను అభినందించారు. బాధ్యతా యుతమైన పౌరులను రూపొందించడంలో విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు, మరియు పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లతో వారు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ దీపా నాయక్, శిరీష, ఇతర అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'





**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** నేటి పారిశ్రామిక ప్రపంచంలో సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా 'కామర్స్' విస్తృత అవకాశాలు గల రంగంగా ప్రాధాన్యతను సంతరించుకుందని ఉస్మానియా యూనివర్సిటి కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్, డాక్టర్ కె. క్రిష్ణ చైతన్య అన్నారు. నారాయణగూడ లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కామర్జియా పేరుతో నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ -2026 ను ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆధునిక వాణిజ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులు తయారు చేసి, ప్రదర్శించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల గురించి ప్రశ్నించి, పలు సూచనాలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కామర్స్ విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక కాలంలో కామర్స్ కోర్సులకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదువ లేదు అని తెలిపారు.కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలేజీ నాణ్యమైన విద్యకు, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు హాజరు అయి రాబోయే పరీక్షల్లో మెరిట్ సాధించి, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శశికిరణ్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ లో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, ఉద్యోగ నియామకాల కోసం చాలా బహుళ జాతీయ కంపెనీలు తమ కాలేజీకి రాబోతున్నాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ ప్రసంగిస్తూ విద్యార్థులు వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులను గమనించి, పరిశ్రమకు సంబంధించిన ఆధునిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత్ దర్శన్ పేరిట పలు రాష్ట్రాల సాంస్కృతిక, వాణిజ్య ప్రాముఖ్యతను తెలియ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియ చేస్తూ బి. కాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన పార్లమెంట్ సమావేశం ప్రదర్శన ఆహుతులను మంత్ర ముగ్ధులను హైచేసింది.ఈ కార్యక్రమంలో కళాశాల బిఎస్.సి ఇంచార్జి సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, అడ్మిన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ఆరోగ్య లక్ష్మీ కమిటీలు

### ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని



**అనంతగిరి, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** మండల పరిధిలోని కిష్టపురం గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో నూతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఏర్పాటు చేశారు.సర్పంచ్ కత్రం జ్ఞానేందర్ రెడ్డి ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు చైర్మన్ గా,11 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రజిని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సర్పంచులకు కీలక బాధ్యతలను అప్పగించిందని అన్నారు.ప్రభుత్వం నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న సరకులు ప్రతినెలా వచ్చేలా సర్పంచ్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ పర్యవేక్షించడంతోపాటు,ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తారన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు,బాలింతలకు అందించే భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ,పిల్లలు,గర్భిణులతో పాటు కేంద్రాలకు వచ్చే వారికి ప్రతి నెల ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన నిర్వహించడం కమిటీ బాధ్యతని తెలియజేశారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెలా రూ.లక్షల విలువైన బాలామృతం,బియ్యం,కందిపప్పు,పాలు,గుడ్లు బరువు తక్కువ పిల్లలకు బాలామృతం ప్లస్,మురుకులు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను లబ్ధిదారులకు అందేలా కమిటీ చూసుకోవాలని సూచించారు.అనంతరం సర్పంచ్ జ్ఞానేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని,బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడి టీచర్ సుగుణ, ఏఎన్ఎం శాంత కుమారి ప్రభుత్వ టీచర్ చంద్రశేఖర్ ఆశలు,బాలింతలు,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమాసియాకు విమానాలు నిలిపివేత

### ఎయిరిండియా,ఇండిగో సర్వీసుల రద్దు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ఇరాన్ లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా దాడులు జరుపుతుండటంతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ప్రతిదాడులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్‌కు పలు దేశాలు తమ విమాన సర్వీసులను రద్దు చేశాయి. పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ఇండిగో, ఎయిరిండియా ప్రకటించాయి. గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితుల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేసినట్టు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు కీలకమని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన విమానయాన సంస్థల్లో ఎయిర్ ఫ్రాన్స్, ఎయిరిండియా, బ్రిటిష్ ఎయిర్ వేస్, ఐబీరియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, జపాన్ ఎయిర్‌లైన్స్, ఎల్‌ఓటీ ఎయిర్‌లైన్స్, లుఫ్తాన్సా, నార్వేజియన్ ఎయిర్, టర్కిష్ ఎయిర్‌లైన్స్, వర్జిన్ అట్లాంటిక్, ఖతార్ ఎయిర్‌వేస్, ఎయిర్ అల్జీరియా, స్కాండేవియన్ ఎయిర్‌లైన్స్, విజ్ ఎయిర్ ఉన్నాయి. ఇరాన్ లక్ష్యంగా క్షిపణులు, బాంబులతో ఇజ్రాయెల్ శనివారంనాడు దాడులకు దిగింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు పేలుళ్లతో దద్దరిల్లాయి. ముప్పును ముందస్తుగా నివారించేందుకు ఈ దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఆ వెంటనే అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తగా సైనిక చర్యకు దిగిట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'గా తమ సైనిక చర్యను అమెరికా, 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా తమ సైనిక చర్యను ఇజ్రాయెల్ ప్రకటించుకున్నాయి. మరోవైపు, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది.

## ఇంటి యజమానులు ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

### తాండూర్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి



**తాండూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ఇంటి యజమానులు ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 శాతం లక్ష్యంగా ఆస్తి పన్ను వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.పాత బకాయిలు ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆస్తుపన్ను చెల్లించి ఇంటి యజమానులు మున్సి పాలిటీ అభివృద్ధికి సహ కరించాలని కోరారు. ఆస్తి పన్ను వసూలలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, జి.రాములు, బిల్ కలెక్టర్లు,వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

### నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 283 డివిజన్ బి .జె .ఆర్ నగర్ వాసులు ఎం.డి నూర్జహాన్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారినిలి సంప్రదించగా వెంటనే స్పందించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 1,75,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించిన ఎల్ఓసి మంజూరి పత్రాలను ఎం.డి నూర్జహాన్ కు శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ప్రతీ ఒక్కరు పోషణతో కూడిన ఆహారం తీసుకోవాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని శంభీపూర్ క్రిష్ణ ..అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లోని సన్ రైస్ మోడల్ స్కూల్ లో శనివారం పోషకాహార దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలియజేస్తూ సరిగ్గా సమయానికి ఆహారం తీసుకోవాలని. ఆహారమే మీ ఔషధంగా ఉండనివ్వండి; మీ ఔషధమే మీ ఆహారమనీ తెలియజేశారు. మీరు తీసుకునే ఆహారం ఒక బ్యాంకు ఖాతా వంటిదని శరీరానికి మంచి ఆహార ఎంపికకు మంచి పెట్టుబడులు వంటివని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్ గారు, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, ఈ శ్రీనివాస్, యువ నాయకులు విష్ణు, భాను, మరియు నాయకులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## బయ్యారంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.

గార్ల బయ్యారం సీఐ రవీందర్



**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** బయ్యారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పి డా.శబరిష్ ఆదేశాలమేరకు బయ్యారం పోలీస్ శాఖ,సూర్య కంటి ఆసుపత్రి వారి సహకారంతో అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా బయ్యారం రైతు వేదికలో శనివారం డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.డ్రైవర్లకు కంటి చూపు ద్వారానే రహదారిపై అవగాహన ఉంటుందని,డ్రైవర్ల కంటి చూపు సరిచేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ రవీందర్ తెలిపారు.సూర్య కంటి ఆసుపత్రి డాక్టర్ ఉస్మాన్ అలీ బృందం బయ్యారానికి చెందిన సుమారు 120 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగు సూచనలు చేసి,ఐ డ్రాప్స్,మందులు అందించారు.ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై డ్రైవర్లలో చైతన్యం కల్గిందని సీఐ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు తిరుపతి, సాయికుమార్,మైబూబీ,సూర్య కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మాధవరావు,నందిని, జాన్సీ,శైలజ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సినిమా షూటింగ్ లొకేషన్స్ చూపించిన సర్పంచ్



**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ గ్రామీణ పర్యాటకాన్ని పెంచేందుకు ఇటీవల లగ్గం సినిమాతో విజయం సాధించిన రచయిత-దర్శకుడు చెప్పాల రమేశ్ కు తన తదుపరి సినిమా షూటింగ్ సంబందించిన లొకేషన్స్ కోసం మండలంలోని గంధంపల్లి,కచనపల్లి పరిసర ప్రాంతాలు,అడవులు, జలపాతాలు,చారిత్రక ప్రదేశాలను షూటింగ్స్‌కు అనుకూలంగా ఉన్నవి చూపించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ తమ గ్రామాల్లోని అందమైన ప్రదేశాలను సినిమా రంగానికి పరిచయం చేస్తూ ఉపాధి,పర్యాటకాన్ని పెంచాలా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.సర్పంచ్ వెంట వరంగల్ భాష,నటులు రమణ రెడ్డి,తరుణ్, కుమార్ చిత్రబృందంతో ఉన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా సైన్స్ డే



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** నారాయణగూడ జోన్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం భారత సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్ సివి రామన్ గారి 'రామన్ ఎఫెక్ట్'ను స్మరించుకొని ఈ వేడుకను జరుపుకున్నారు. దీనిలో భగాంగా విద్యార్థులు చాలా రకాల 'నమూనా'లను తయారు చేసి ప్రదర్శించారు. పలు రకాల నమూనాలతో చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నారాయణగూడ జోన్ ఏజీఎం మోఘల్ నూర్ మహ్మద్ ఆలీ, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. హిమాయత్నగర్ బ్రాంచి ప్రిన్సిపాల్ శివాణి విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, సుధ, డీన్ రమేష్, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట ఆర్‌డివో కార్యాలయంలో ఎసిబి సోదాలు

**సూళ్లూరుపేట, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యాలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న అవినీతిపై వరుస ఫిర్యాదుల అందిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఏసిబి అధికారులు పలు కీలక ఫైళ్లు, భూములకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.అలాగే అధికారుల పనితీరుపై విచారిస్తున్నారు. రైతు వద్ద అడంగల్ లో పేరు మార్చేందుకు భారీ మొత్తంలో నగదు తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ హేమంత్,సీనియర్ అసిస్టెంట్ సిరాజ్ లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారి నుండి 40,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్.
- ఆకట్టుకున్న వందలాది సైన్స్ నమూనాలు.





**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి జెవిఆర్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ మల్యాల హెడ్ సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు. తదనంతరం ముఖ్యఅతిథి,సైన్సు ఉపాధ్యాయులు కలిసి నమూనాలను పరిశీలించి అత్యుత్తమ నమూనాలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చేసిన నమూనాలు తనను ఎంతో ఆకర్షించాయని, క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఎప్పటికీ వృధా కాబోదని,పెద్ద పెద్ద ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం తోపాటు జీవశాస్త్రానికి సంబంధించిన నమూనాలను 500కు పైగా ప్రదర్శించారు. విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందిని తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం చేతన్ లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,పిపిటి,ప్రైమరీ ఇన్చార్జులు షహనాజ్, ప్రవల్లిక,సైన్సు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ,కాశీ విశ్వనాథ్,శ్రీనివాస్,నరేష్,జ్యోతి,శ్రీలత, రవి, వెంకటరమణ,నరేష్,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా,సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు.ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్,తహసిల్దార్ నాగరాజు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



## కామ్రేడ్ మడిపెద్ది రామచంద్రుకు విప్లవ జోహార్లు.

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** బయ్యారం మండలం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లక్ష్మీ నరసింహపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మడిపెద్ది రామచంద్రు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతిచెందారు.దకామ్రేడ్ రామచంద్రు మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ కామ్రేడ్ రామచంద్రు భౌతిక కాయంపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్స్ చింత వెంకన్న,గుజ్జు దేవేందర్,హలవతు లింగ్యా, రామచంద్రుల మురళి,మెంగు భగవాన్,గుండెబోయిన లింగమల్లు ఎర్ర జెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.కామ్రేడ్ దొరన్న,ఎర్రమళ్ళ ఎర్రన్న నాయకత్వంలో పార్టీలో చేరి న్యూడెమోక్రసీ నిర్వహించే అనేక ప్రజా పోరాటాలలో ముఖ్యంగా పేదల ఇంటి స్థలాల కోసం,భూమిలేని అన్ని వర్గాల ప్రజలకు భూమిని సాధించిపెట్టే పోరాటంలో, వ్యవసాయ కూలీల రేట్ల పెంపుదల కోసం,తునికాకు రేటు పెంపుదల కోసం,అనేక రైతాంగ పోరాటాల్లో కామ్రేడ్ రామచంద్రు క్రియాశీలక పాత్రను పోషించారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కే.మహమ్మద్,దేశెట్టి రవి,నారాల ఐలయ్య,మడి పెద్ది లింగమూర్తి,నరాల వెంకన్న,శ్రీశైలం,కడవైన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** శ్రీ చైతన్య పాఠశాల బర్కత్‌పురా బ్రాంచ్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా "సైన్స్ ఫెయిర్ -- 2026"ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరపు థీమ్ "బ్రెయిన్ వేవ్ -- థింక్, క్రియేట్, ఇన్నోవేట్" గా నిర్ణయించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ గ్రూప్ డైరెక్టర్‌గా సేవలందించిన ఎం. సత్యనారాయణ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి ఏజీఎం మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ప్రైమరీ ఇన్‌చార్జ్ సబిత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ మాలతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.



విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను ముఖ్య అతిథి పరిశీలించి అభినందించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష సాంకేతికత, పునరుత్పాదక శక్తి వంటి విభిన్న అంశాలపై వినూత్న ప్రదర్శనలు నిర్వహించారు.ముఖ్య అతిథి ఎం. సత్యనారాయణ తన ప్రసంగంలో మాట్లాడుతూ.. "విజ్ఞానం దేశ అభివృద్ధికి మూలస్తంభం. విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచించి, పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఏజీఎం మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆలోచనా శక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. జోనల్ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠ్యపుస్తక జ్ఞానాన్ని ప్రాయోగికంగా అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన విజేత విద్యార్థులను ముఖ్య అతిథి ఎం. సత్యనారాయణ మోమెంటోలు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించి, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రేరణనిచ్చింది.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకల్లో పాల్గొన్న సింగారం నాయకులు



**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ముగింపు మహా భోగ్ బండారు కార్యక్రమానికీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీ నుంచి గ్రామ సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాధవత్ లాల్య,గుగులోత్ భద్రు,బాధవత్ సెట్రం,గుగులోత్ వెంకటేష్,గుగులోత్ మహేష్, గుగులోత్ రమేష్,గుగులోత్ సురేష్,గుగులోత్ వీరన్న,గుగులోత్ హరీష్,గుగులోత్ బాబు,సపవత్ రమేష్,సపవత్ సంతోష్,సపవత్ నవీన్,సపవత్ నరేందర్,సపవత్ వంశీ,బానోత్ బావసింగ్,బానోత్ శంకర్,గంగవత్ గోపి,బానోత్ భారత్, బానోత్ శేఖర్,బానోత్ వంశీ,గుగులోత్ సిద్దు,గుగులోత్ సాయి,ఇస్లావత్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండ ఎంపియూపిఎస్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



**బయ్యారం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** జగ్గు తండ పంచాయతీలో ఎంపియూపిఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.సైన్స్ డే కార్యక్రమానికి జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సర్ సివి రామన్ సైన్స్ రంగంలో చేసిన అద్భుతమైన విజయాలను విద్యార్థిని విద్యార్థులకు గుర్తు చేశారు.దానితోపాటు సైన్స్ డే సందర్భంగా స్కూల్లో నిర్వహించిన అనేక రకాల కాంపిటీషన్స్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి ని, ఉపసర్పంచ్ వీరస్వామి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి ఉష పాల్గొన్నారు.

## జగ్గు విజ్ఞానంతోనే మానవ వికాసం



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** విజ్ఞానంతోనే మానవ వికాసం సాధ్యమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఐసిఎంఆర్ మాజీ డైరెక్టర్, శాస్త్రవేత్త డాక్టర్ మహేతబ్ ఎస్. బాంజీ అన్నారు. శనివారం నారాయణగూడ లోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో భౌతిక, జీవ శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విజ్ఞాన దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధితో పోషకాహార భద్రత కీలకమని అన్నారు. మహిళలను శాస్త్ర, సాంకేతిక రంగంలో శక్తివంతం చేయడం ద్వారా ప్రజారోగ్యం, జాతీయ పురోగతి బలోపేతం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ ప్రొఫెసర్ దీపక్ కుమార్, ఆక్సిజెంటా ఫార్మా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎ.వీరారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, డాక్టర్ జె.అచ్యుతదేవి, సెక్రెటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ పి.నందాదేవి, డాక్టర్ ఎ. రజని, డాక్టర్ వి.జీవనజ్యోతి, డాక్టర్ టి. వంశీమోహన, స్వేతా శ్రీవాస్తవ, బి.శ్రీలత, డాక్టర్ ఎ.సిహెచ్ ప్రద్యూత, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘనసత్కారం




**ఉప్పల్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులను తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, నూతన అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సమన్వయంతో పనిచేసి మీడియా ప్రతిష్ఠను పెంచాలని సూచించారు.క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాకేష్ గైకౌడ్, ఆర్. సాకూర్, హర్ష ఆస్థాన, ఆంజనేయులు, జె .సైదులు మరియు ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయాత్మక పోరాటం దిశగా జాగృతి “సరికొత్త వ్యూహంతో సమర శంఖం కప్పాటి పాండురంగా రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** లిక్కర్ స్కాం అనేది ఓ రాజకీయ ప్రేరేపిత కుట్ర అని తేల్చిన న్యాయస్థానం నిన్నటి వరకు రాజకీయాల్లో మాపై బురదజల్లడానికి, మమ్మల్ని హేళన చేయడానికి గిట్టని వారికి ఉన్న ఏకైక అస్త్రం “లిక్కర్ కేసు”. ఏ చర్చ జరిగినా, ఏ అంశం వచ్చినా ఆఖరుకు ఈ నిరాధారమైన ఆరోపణల దగ్గరికే తీసుకొచ్చి, అపహాస్యం చేసేవారు. ఎంత నిజాయితీగా ఉన్నా.. ఆ మరక చూపి రాజకీయంగా ఎదుర్కోవాలని కుట్రలు పన్నారు. కానీ, ఊహించని విధంగా కొన్ని రోజుల్లోనే రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది! ధర్మం గెలిచింది! ఇక రాజకీయాల్లో మాపై ఎలాంటి నెగెటివ్ నరేషన్ లేదు.. అంతా పాజిటివ్ వైబ్ మాత్రమే! ?సాధారణంగా మన దేశంలో కుంభకోణాల కేసుల విచారణలు, తీర్పులు రావడానికి దశాబ్దాల కాలం పడుతుంది. దేశ చరిత్రను గమనిస్తే: ఒక సినీ నటి హత్య కేసులో తీర్పు రావడానికి ఏకంగా 24 ఏళ్లు పట్టింది. దాణా కుంభకోణం కేసులో తొలి తీర్పు రావడానికి 17 ఏళ్లు పట్టింది. వై.ఎస్. జగన్ కేసు గత 13 ఏండ్లుగా కొనసాగుతూనే ఉంది. ఓటుకు నోటు కేసు 11 ఏండ్లుగా ఇంకా నడుస్తూనే ఉంది. హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ కుంభకోణం తీర్పుకు 11 ఏళ్లు పట్టింది. సత్యం కార్పొరేట్ ఫ్రాడ్ కేసులో తీర్పు రావడానికి 6 ఏళ్లు పట్టింది. ఇలాంటి పరిస్థితుల్లో, ఒక కుంభకోణం అంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ లిక్కర్ కేసు తీర్పు రావడం కూడా అంత ఈజీ కాదని, బహుశా జీవితకాలం పడుతుందేమో అని అందరూ భావించారు. పైగా ఆయా కుంభకోణాల్లో న్యాయస్థానాలు నేరాలను నిర్ధారించి, దోషులకు శిక్షలు కూడా విధించాయి. కానీ, లిక్కర్ కేసు అనేది అసలు ఒక స్కామే కాదు! ఇదొక రాజకీయ ప్రేరేపిత కేసు అని, కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ తప్పుడు ఆరోపణలు చేశారని గౌరవ న్యాయస్థానం స్పష్టం చేసింది. అందులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొన్న వారికి పూర్తి స్థాయి “క్లీన్ చిట్” ఇచ్చి, వారి నిజాయితీని లోకానికి చాటిచెప్పింది. సత్యమేవ జయతే అని మరోసారి నిరూపితమైంది. ఈ తీర్పుతో రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైందని అన్నారు.

# పాలేరు నియోజకవర్గం ముదిగొండ ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీస్ ప్రారంభం

## ఆఫీస్ ప్రారంభించిన పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి





**ఖమ్మం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** పాలేరు నియోజకవర్గం ముదిగొండ ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీస్ ని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కోదాడ క్రాస్ రోడ్డు వద్ద నూతన కార్యాలయాన్ని పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ యాకుబ్ షావలి పాషా కార్యదర్శి వల్లభనేని సాయిచరణ్ ఉపాధ్యక్షులు బెక్కం కనకయ్య కోశాధికారి రుద్రగాని మాధవరావు కన్వీనర్ మామ సిరాజ్ లు తమరు దయాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో గ్రానైట్ రైస్ వ్యాపారాలకు ప్రసిద్ధి చెందిందని ఐక్యమత్యంతో లారీ అసోసియేషన్ అభివృద్ధి సాధించాలని సూచించారు ఈ కార్యక్రమం లో అస్సోసియేషన్ వారు ముఖ్య అతిధులను శాలువా తో సత్కరించి మూమెంటో ను అందించారు. ఈ కార్యక్రమం లో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ఏదులాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ గ్రానైట్ అస్సోసియేషన్ సెక్రెటరీ కమర్తపు గోపాలరావు ఖమ్మం జిల్లా గ్రానైట్ మార్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కిషన్ జానీమియా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న అంబటి సుబ్బారావు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న గుర్రం రాకేష్ రెడ్డి భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు

# నేటి విద్యార్థులే... రేపటి శాస్త్రవేత్తలు

- సోలిటైర్ గ్లోబల్ స్కూల్ లోఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన
- ప్రిన్సిపాల్ అనిల్ వసంత్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో తోడ్పడతాయని సోలిటైర్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ వసంత్ అన్నారు. శనివారం కాటేదాన్ సోలిటైర్ గ్లోబల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలను విద్యార్థుల తల్లి తండ్రులు తిలకించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ గ్రూప్స్, షుగర్ టెస్ట్, హైట్ వంటి పరీక్షలు విద్యార్థులు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ. చిన్ననాటి పరిశోధనలే భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలకు పునాది అని, పిల్లల ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకో వాలన్నారు. ఏ అంశంలోనైనా ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయడం నేర్చుకోవాలన్నారు. సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మెరుగైన సమాజం కోసం ఎటువంటి ప్రాజెక్టులు అవసరం అనేది విద్యార్థి దశనుంచి అలవర్చుకోవడం ద్వారా మెరుగైన సమాజం ఏర్పాటులో భాగస్వాములు అయ్యేందుకు వీలుగా ఉంటుందన్నారు. సైన్స్ ద్వారానే మెరుగైన సమాజం ఏర్పడుతుందని విద్యార్థుల ప్రదర్శనలు నిరూపించాయన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వర్షం నీటి సంరక్షణ, రోబోటిక్స్, సాంకేతిక కళ, వాయు కాలుష్య నియంత్రణ, సోలార్ సిస్టం, నానో టెక్నాలజీ, అటవీ పర్యావరణ వ్యవస్థ, ప్రతిబింబం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అముక్త రెడ్డి, ఉపాధ్యాయులు మల్లేష్, అర్జున్,విశాల్, ఖాజా, సుజాత రావు, రూబీనా, సరిత తివారి, ఉమా ఐరా, రిజ్వి, లలిత, వైష్ణవి, మాధవి, రహమాత్, ఆఫ్సార్, అమృత, బబితా, మౌనిక, సునీత, లక్ష్మి,హారతి, హుమెరా, సాన ఖాన్ తదితరులు పాల్గొన్నారు.






విశాఖ శారదా పీఠానికి శంషాబాద్ లో రెండు ఎకరాలు కేటాయింపు. సర్వే నంబర్ 725 లో కేటాయించినట్లు ప్రకటించిన శంషాబాద్ తహసిల్దార్.

**శంషాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** విశాఖ శారదా పీఠం సంస్థకు శంషాబాద్ లొ రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తున్నట్లు శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ప్రకటించారు. కోకాపేట్ లో విశాఖ శారదా పీఠానికి సంబంధించిన రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించినందున వారికి ప్రత్యామ్నాయంగా శంషాబాద్ లోని సర్వేనెంబర్ 725 /19 లో హెచ్ఎండిఏ లేఅవుట్ పరిధిలో రెండు ఎకరాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శారద విద్యాపీఠానికి ఈ భూమిని కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.

## ఈద్గా ఎదుట కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి.

### తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పెద్ద తూప్రా మైనార్టీలు



**శంషాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో పెద్ద తుప్రా – అమీర్ పేట్ గ్రామాల మధ్యన రహదారిపై ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో వెలుస్తున్న అక్రమ డబ్బాల ఏర్పాటు . నిర్మాణాలను వెంటనే అధికారులు అడ్డుకొని పక్షంలో అడుగడుగునా డబ్బాలు వేసే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ముఖ్యంగా ఈద్గా పరిసరాల్లో కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు శనివారం శంషాబాద్ తహసిల్దారును కోరారు. దాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని తాసిల్దార్ రవీందర్ దత్ వారికి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కూడ కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు వివరించారు. తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన వారిలో ఎండి గౌస్. సయ్యద్ ఖదీర్. సయ్యద్ మోసిన్. హాజీ పాషా. బాబర్. యూసుఫ్ షఫీ. ఖాదర్. సద్దాం. రబ్బాని. ఆజం ఎండి సిరాజ్. నాజిమ్. జాకీర్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కేసు మాజీ ఛైర్మన్ మల్లికార్జున గౌడ్ అరెస్ట్

**మెదక్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికల మసయంలో కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మెల్యేపై దాడి చేసి, హత్యకు యత్నించారని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే 13 మంది బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి సంగారెడ్డి జైలులో ఉంచగా.. తాజాగా మల్లికార్జున గౌడ్‌ను అరెస్టు చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మెదక్ పట్టణంలోని మల్లికార్జున గౌడ్ నివాసానికి శనివారం తెల్లవారుజామున భారీగా పోలీసులు మోహరించారు. ఇంట్లోకి వెళ్లి ఆయన్ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున మల్లికార్జున గౌడ్ నివాసానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు.

# సీబీఐటీ లో ఒక రోజు జాతీయ నాయకత్వ సదస్సు



**హైదరాబాద్, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** హైదరాబాద్‌లోని చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో “ఉన్నత విద్యాసంస్థల్లో అకాడమిక్ మరియు పరిపాలనా నాయకత్వం: సుశాసనం, బాధ్యత, జవాబుదారీతనం మరియు పాత్ర స్పష్టతకు మార్గాలు” అనే అంశంపై ఒక రోజు జాతీయ నాయకత్వ సదస్సు 28 ఫిబ్రవరి 2026న సీబీఐటీ అసెంబ్లీ హాల్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలు, పరిపాలకులు, విధాననిర్మాతలు మరియు విద్యా రంగ నాయకులు పాల్గొని, ఉన్నత విద్యాసంస్థల్లో నాయకత్వ పద్ధతులను బలోపేతం చేయడంపై సవివరంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ ప్రసాంత మహాపాత్ర, ఐఏఎస్ (విరమణ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన ముఖ్యోపన్యాసంలో ఉన్నత విద్యా భవిష్యత్తును నిర్మించడంలో పారదర్శక పాలన, జవాబుదారీతనం మరియు దూరదృష్టి నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సదస్సులో ▶ డా. కె. కరుణాకరన్, మాజీ వైస్ ఛాన్సలర్, మోహన్ బాబు యూనివర్సిటీ, తిరుపతి -- “ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస ఫలితాలు మరియు అకాడమిక్ నాయకుల పాత్ర” అంశంపై ప్రసంగించారు. ▶ ప్రొ. సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, వైస్ ఛాన్సలర్, జేఎన్‌టీయూకే, కాకినాడ -- “నాణ్యత హామీ, గుర్తింపులు మరియు ర్యాంకింగ్స్‌లో పరిపాలకుల పాత్ర” గురించి వివరించారు. ▶ ప్రొ. ఎస్. వెంకటరామనయ్య, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్ ), లక్నో -- “డిజిటల్ యుగంలో ఉన్నత విద్యాసంస్థలకు మార్గదర్శక నాయకత్వం” పై ప్రసంగించారు. ▶ ప్రొ. ఎం.ఎల్. సాయి కుమార్, మాజీ డీన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ -- “ఉన్నత విద్యా నాయకత్వంలో జవాబుదారీతనం మరియు బాధ్యత” అంశంపై వివరించారు. ▶ విశ్రామ మేజర్ జనరల్ డా. ఎస్.ఎస్. దసాకా, (), మాజీ వైస్ ఛాన్సలర్, ఇండస్ యూనివర్సిటీ, అహ్మదాబాద్ విన్ - 3 మేనేజ్‌మెంట్‌లో అకాడమిక్ నాయకుల పాత్ర” గురించి ప్రసంగించారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొ. సి.వి. నరసింహులు సభను ఉద్దేశించి, సీబీఐటీ లో జరుగుతున్న విద్యా, పరిశోధన మరియు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే, నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన విద్య, అక్రిడిటేషన్ లో ప్రతిభ మరియు నాయకత్వ సామర్థ్యాల అభివృద్ధి పట్ల సంస్థ కట్టుబాటును స్పష్టంచేశారు. డా. ఎన్.ఎల్.ఎన్. రెడ్డి సదస్సు ద్వారా ఆశిస్తున్న ఫలితాలను వివరించారు. ఈ చర్చలు పరిపాలనా వ్యవస్థల్లో స్పష్టతను తీసుకురావడం, పనితీరును మెరుగుపరచడం, జవాబుదారీతనాన్ని పెంపొందించడం మరియు జాతీయ విద్యా లక్ష్యాలతో సంస్థల లక్ష్యాలను అనుసంధానించడంలో దోహదపడతాయని తెలిపారు.


# శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ ప్రతియోగిత 2025-26






**నార్సింగి, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** రెండు రోజుల స్పోర్ట్స్ ఫెస్ట్ ప్రతియోగిత శనివారం శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసింది. ముఖ్య అతిథి చేపూర్ శ్రీదేవి హాజరై స్పోర్ట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి, ఒత్తిడి ఉపశమనాన్ని ప్రోత్సహించడంలో క్రీడల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ ఫెస్ట్‌లో బాస్కెట్‌బాల్, త్రోబాల్, ఖో–ఖో, వాలీబాల్, కబడ్డీ, చెస్, షాట్‌పుట్ వంటి వివిధ ఆటలు విద్యార్థినిలు ఆడారు. వీజేఐటి, విబిఐటి, సీబిఐటి, విఎన్ఆర్, వీజేఐఈటి, వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, హెచ్ఐటిఏఎం అనేక కళాశాలల నుండి జట్లు పాల్గొన్నాయి. కాగా ఖో ఖో– స్వీక్, త్రోబాల్ హిట్మ్, బాస్కెట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, చెస్, షార్ట్‌పుట్ క్రీడలలో శ్రీదేవి ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు వీజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని శ్రీదేవి ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ పి. రాజలింగం, బి సుధాకర్ రెడ్డి, స్టూడెంట్ కోఆర్డినేటర్లు మేఘన, శ్రీమతి చరిష్మ, అధ్యాపకులు, విద్యార్థి స్వచ్ఛంద సేవకుల మద్దతుతో విజయవంతంగా నిర్వహించారు. కళాశాలలో ఉత్సవాలను నిర్వహించడంలో, ఉత్సాహభరితమైన క్యాంపస్ జీవితాన్ని పెంపొందించడంలో నిరంతరం మద్దతు ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






**ఖమ్మం, ఫిబ్రవరి, 28, తెలంగాణ కానుక:** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక ఆర్థిక సర్వే చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు సర్వే ప్రక్రియ కొనసాగుతుందని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు సర్వే కు సంబంధించిన వ్యక్తులు వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి సామాజిక ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మనసులు గెల్చుకున్న రింకు.. తండ్రి అంత్యక్రియలు పూర్తైన గంటల్లోనే మ్యాచ్ కోసం జట్టులో జాయినింగ్



తండ్రి చనిపోయిన బాధలో కూడా టీమిండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ దేశం పట్ల తన నిబద్ధతను చాటుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ సూపర్ 8లో భాగంగా ఆదివారం (మార్చి 1) వెస్టిండీస్?తో భారత్ ఆడనున్న డూ ఆర్ డై మ్యాచ్ కోసం అతడు జట్టుతో కలిశాడు. తండ్రి అంత్యక్రియలు పూర్తైన గంటల వ్యవధిలోనే శనివారం (ఫిబ్రవరి 28) కోల్?కతాలో జట్టులో చేరాడు. తండ్రి చనిపోయిన బాధను కూడా దేశం కోసం లోపలే దిగమింగుకుని కీలకమైన మ్యాచ్ కోసం వచ్చిన రింకు సింగ్?పై ప్రశంసల వర్షం కురుస్తోంది. కష్టకాలంలో కూడా దేశమే ఫస్ట్ ప్రయారిటీ అని నిరూపించి రింకు సింగ్ మనసులు గెల్చుకున్నాడంటున్నారు నెటిజన్లు. సూపర్ 8 పోరులో భాగంగా జింబాబ్వేతో జరిగిన మ్యాచులో రింకు సింగ్ ఆడలేదు. కానీ వెస్టిండీస్?తో ఈడెన్ గార్డెన్స్?లో జరగనున్న కీలక మ్యాచులో రింకు బరిలోకి దిగే అవకాశం ఉంది. ఎందుకంటే ఐపీఎల్?లో కేకేఆర్ తరుపున ఆడుతోన్న ఈ యంగ్ బ్యాటర్?కు ఈడెన్ గార్డెన్స్ హోం గ్రౌండ్. ఈ మైదానంలో అతడికి మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. దీంతో వెస్టిండీస్?తో జరిగే డూ ఆర్ డై మ్యాచులో రింకు ప్లేయింగ్ లెవన్?లో ఉండే అవకాశం ఉంది.

రింకూ సింగ్ ఇంట్లో విషాదం:టీమిండియా యంగ్ క్రికెటర్, స్టార్ ఫినిషర్ రింకూ సింగ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్న సంగతి తెలిసిందే. రింకూ తండ్రి ఖాన్‌చంద్ర సింగ్ శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా లివర్ క్యాన్సర్ నాలుగో స్టేజ్‌తో పోరాడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ఆరోగ్యం విషమించడంతో గ్రేటర్ నోయిడాలోని యథార్థ్ హాస్పిటల్‌లో చేర్పించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో డాక్టర్లు వెంటిలేటర్‌పై ఉంచి ట్రీట్‌మెంట్ అందించినా ఫలితం లేకపోయింది. చెన్నైలో జింబాబ్వేతో మ్యాచ్ ముగిసిన కొన్ని గంటల్లోనే తండ్రి మరణవార్త తెలియడంతో రింకూ జట్టును వీడాడు. తన హోమ్‌టౌన్ అలీఘడ్‌కు చేరుకొని తండ్రి అంత్యక్రియలు నిర్వహించాడు. కాగా, ఖాన్‌చంద్ర సింగ్ అలీఘఢ్‌లో గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసే కార్మికుడిగా పనిచేస్తూనే రింకూను క్రికెటర్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. రింకూ తండ్రి మృతి పట్ల బీసీసీఐతో పాటు విరాట్ కోహ్లీ, హర్భజన్ సింగ్ తదితర మాజీ క్రికెటర్లు, తోటి ప్లేయర్లు సంతాపం వ్యక్తం చేశారు.

## జమ్మూకాశ్మీర్ సంచలనం.. 67 ఏళ్ల తర్వాత మొదటిసారి రంజీ ట్రోఫీ కైవసం



హుబ్లీ వేదికగా జరిగిన రంజీ ట్రోఫీ 2026 ఫైనల్ పోరులో జమ్మూ అండ్ కాశ్మీర్ జట్టు కర్ణాటకపై చారిత్రాత్మక ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ మెగా టోర్నీలో జమ్మూకాశ్మీర్ జట్టు 67 ఏళ్ల తర్వాత మొదటి రంజీ ట్రోఫీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. శుభమ్ పుండిర్ తన సెంచరీతో మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. ఆ తర్వాత ఔకిబ్ నబీ ఐదు వికెట్లు తీయడం జీడఖ 291 పరుగుల ఆధిక్యాన్ని సాధించడంలో సహాయపడింది. ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు జరిగిన ఈ నిర్ణయాత్మక పోరులో జమ్మూకాశ్మీర్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆధిపత్యం ప్రదర్శించి సత్తా చాటింది. మొదటి ఇన్నింగ్స్‌లో జే అండ్ కే ఏకంగా 584 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టులో శుభమ్ పుండిర్ 121 పరుగులతో అద్భుత సెంచరీ బాదగా, యావర్ హసన్ (88), సాహిల్ లోత్రా (72), కెప్టెన్ పరాస్ డోగ్రా (70), కన్హయ్య వాధావన్ (70) అర్ధసెంచరీలతో కీలక పాత్ర పోషించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 5 వికెట్లతో రాణించినప్పటికీ, మిగితా బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక జట్టు జమ్మూకాశ్మీర్ బౌలర్ల ధాటికి తలవంచింది. కేవలం 293 పరుగులకే కర్ణాటక జట్టు కుప్పకూలింది. ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 160 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా, ఇతర స్టార్ ఆటగాళ్లు కె.ఎల్. రాహుల్ (13), దేవదత్ పడిక్కల్ (11), కరుణ్ నాయర్ (0) విఫలమయ్యారు. జమ్మూకాశ్మీర్ బౌలర్లలో ఆకిబ్ నబీ 5 వికెట్లతో కర్ణాటక బ్యాటింగ్ వెన్నువిరిచాడు. దీనితో జమ్మూకాశ్మీర్‌కు 291 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జమ్మూకాశ్మీర్ నిలకడగా ఆడి 4 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఓపెనర్ ఖమ్రాన్ ఇక్బాల్ 160 పరుగులతో అజేయంగా నిలిచి కర్ణాటక బౌలర్లను విసిగించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీతో జట్టు భారీ స్కోరుకు పునాది వేసిన శుభమ్ పుండిర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. హుబ్లీ మైదానంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.





## ఓడిన శ్రీలంక.. టోర్నీ నుంచి పాక్ ఔట్.. న్యూజిలాండ్ కి లైన్ క్లియర్

టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ లో శ్రీలంకపై పాకిస్తాన్ విజయం సాధించింది. పల్లెకెలె అంతర్జాతీయ మైదానంలో జరిగిన మ్యాచ్ లో పాక్ లంకపై 5 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించిన కూడా టోర్నీ నుంచి దాయాది దేశం నిష్క్రమించింది. టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ తీసుకోవడంతో.. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. పాక్ ఓపెనింగ్ బ్యాటర్లు ఫర్హాన్ సెంచరీ (100), ఫఖర్ జమాన్ (84) పరుగులు చేయడంతో 212 పరుగులు చేసింది. మిగతా పాక్ బ్యాటర్లు అందరూ పూర్తిగా విఫలం అయ్యారు. 213 పరుగుల లక్ష్య ఛేదినకు దిగిన శ్రీలంక జట్టుకు రెండో ఓవర్లోనే ఓపెనర్ పాతుమ్ నిస్సాంక (4) నసీమ్ షా బౌలింగ్ లో మహ్మద్ నవాజ్ కి క్యాచ్ ఇచ్చి మొదటి వికెట్ గా పెవిలియన్ కి చేరుకున్నాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కమిల్ మిషార( 26)ని 4.1 ఓవర్లలో 33 పరుగుల వద్ద అబ్రార్ అహ్మద్ క్లిన్ బౌల్డ్ చేశాడు. వన్ డౌన్ ల్ బ్యాటింగ్ కి వచ్చిన చరిత్ అసలంక సైతం కాసేపు బ్యాట్ ఝులిపించినప్పటికీ 25 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అబ్రార్ అహ్మద్ బౌలింగ్ లో ఔట్ అయ్యాడు. కమిందు మెండిస్ (3), జనిత్ లియానాగే (5) సైతం త్వరగా పెవిలియన్ చేరారు.

## ధోనికి ఝలక్.. 15 రోజుల్లోగా స్పందించాలంటూ నోటీసులు పంపిన జార్ఖండ్ ప్రభుత్వం

టీమిండియా మాజీ కెప్టెన్, 'కెప్టెన్ కూల్' మహేంద్ర సింగ్ ధోనీకి ఊహించని షాక్ ఇచ్చింది జార్ఖండ్ రాష్ట్ర గృహనిర్మాణ బోర్డు (జీూఎదీ). స్థలం విషయంలో ధోనీకి తాజాగా నోటీసులు జారీ చేసింది జార్ఖండ్ ప్రభుత్వం. రాంచీలోని హర్ము ప్రాంతంలో ఉన్న ఆయన నివాస స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. 2009లో జార్ఖండ్ ప్రభుత్వం ధోనీ సాధించిన అద్భుత విజయాలకు గుర్తుగా.. హర్ము ప్రాంతంలోని ప్లాట్ నంబర్ ఎ-(10)ూా ని కేటాయించింది.



అయితే ఈ స్థలాన్ని కేవలం 'నివాస అవసరాల' (=వంఱఎవత్ఱఝశ్రీ ఖంవ) కోసం మాత్రమే కేటాయించారు. కానీ ప్రస్తుతం అక్కడ ఒక డయాగ్నస్టిక్ సెంటర్ (నీబర్గ్ పల్స్ డయాగ్నస్టిక్స్) నడుస్తోంది. అంటే ఆ ప్లాట్ ను 'వాణిజ్య అవసరాల' (జశీవవవతీఎఱఝశ్రీ ఖంవ) కోసం వాడుతున్నారని బోర్డు గుర్తించింది. ఇది కేటాయింపు నిబంధనలను ఉల్లంఘించడమేనని బోర్డు స్పష్టం చేసింది. ఈ నోటీసుపై స్పందించేందుకు ధోనీకి బోర్డు 15 రోజుల గడువు ఇచ్చింది. ఈ కాలపరిమితిలోగా సరైన వివరణ ఇవ్వకపోతే.. ఆ ప్లాట్ కేటాయింపును రద్దు చేయాలని బోర్డు సిఫార్సు చేసే అవకాశం ఉంది. ఇలా కేవలం ధోనీకే కాకుండా.. ఇలాంటి నిబంధనలు ఉల్లంఘించిన మరికొందరికి కూడా నోటీసులు పంపినట్లు జార్ఖండ్ హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు సంజయ్ లాల్ పాశ్వాన్ ధృవీకరించారు.దహర్ములోని ఈ ఇల్లు ధోనీ అభిమానులకు చాలా ప్రత్యేకం. ఇంటి గోడలపై ఆయన పేరు, జెర్సీ నంబర్ 7, ఫేమస్ హెలికాప్టర్ షాట్, వికెట్ కీపింగ్ యాక్షన్‌తో కూడిన చిత్రాలు ఇలా ఎన్నో ఉన్నాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకులు దీనిని ఒక సెల్ఫీ పాయింట్‌లా చూస్తారు. అయితే ధోనీ ప్రస్తుతం తన కుటుంబంతో కలిసి రాంచీలోని సిమాలియా రింగ్ రోడ్ లో ఉన్న భారీ ఫామ్‌హౌస్ లో నివసిస్తున్నారు. హర్ములోని ఆస్తి ప్రస్తుతం ఆయన పాత నివాసంగా మాత్రమే ఉంది.ప్రస్తుతం ధోనీ త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026 సీజన్ కోసం సిద్ధమవుతున్నారు. ఇది ఆయనకు చివరి ఐపీఎల్ కావచ్చు అని ప్రచారం జరుగుతోంది. 2020లోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ.. చెన్నై సూపర్ కింగ్స్ తరపున తన ఆటతో క్రికెట్ అభిమానులను అలరిస్తూనే ఉన్నారు.

## ఆ ఆల్‌రౌండర్ అవుట్ వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్ కు భారత్ టీం ఇదే!



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మార్చి 1న జరగనున్న భారత్, వెస్టిండీస్ మ్యాచ్ ఇప్పుడు ఒక 'క్వార్టర్ ఫైనల్'గా మారింది. జింబాబ్వే పై ఘనవిజయం సాధించి ఫామ్ లోకి వచ్చిన టీమిండియా.. సెమీస్ బెర్తు కోసం విండీస్ తో అమితుమీ తేల్చుకోనుంది. అయితే ఈ కీలక మ్యాచ్ కోసం టీమిండియా తుది జట్టులో కొన్ని ఆసక్తికర మార్పులు జరిగే అవకాశం ఉంది. జింబాబ్వేతో జరిగిన గత మ్యాచ్‌లో ప్రయోగాత్మకంగా సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా పంపిన నిర్ణయం మంచి ఫలితాలను అందించింది. అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ మెరుపు ఆరంభాన్ని అందించాడు. ఇందులో ముఖ్యంగా ఓపెనర్ అభిషేక్ శర్మ (55) హాఫ్ సెంచరీతో సూపర్ టచ్ లోకి రావడం భారత్ కు పెద్ద ప్లస్ పాయింట్. దీన్ని బట్టి విండీస్ పై కూడా వీరిద్దరే ఇన్నింగ్స్ మొదలు పెట్టవచ్చు. ఇక మూడో స్థానంలో ఇషాన్ కిషన్, ఆపై కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు రానున్నారు. అయితే ఇప్పుడు మిడిల్ ఆర్డర్ వరుసలో ఓ కీలక మార్పు చర్చనీయాంశంగా మారింది. జింబాబ్వేపై తిలక్ వర్మ 16 బంతుల్లో 44 పరుగులు చేసి అదరగొట్టినప్పటికీ.. జట్టుకు లోయర్ ఆర్డర్‌లో ఫినిషర్ అవసరం ఎక్కువగా ఉంది. టీం కారణాల వల్ల గత మ్యాచ్ కు దూరమైన రింకూ సింగ్ విండీస్ వంటి జట్లపై చివర్లో భారీ సిక్సర్లు కొట్టి ఫినిషర్ పాత్ర పోషించే అవకాశం ఉంది. అలాగే మరో మార్పు గమనించినట్లైతే.. గత మ్యాచ్ లో పేలవంగా బౌలింగ్ చేసిన శివమ్ దూబే స్థానంలో వాషింగ్టన్ సుందర్ ను తీసుకోవచ్చు. భారత బౌలింగ్ ప్రస్తుతం జస్ప్రీత్ బుమ్రాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అతనికి తోడుగా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సహకరిస్తున్నాడు. శివం దూబే వేస్తున్న మీడియం పేస్ బౌలింగ్ భారీగా పరుగులు ఇస్తుండటం మేనేజ్మెంట్‌ను కలవరపెడుతోంది. అలాగే వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లు తమ లయను అందుకోవాల్సి ఉంది. కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, బ్యాటింగ్ డెప్త్ తగ్గకూడదనే ఉద్దేశంతో భారత్ ప్రస్తుత కాంబినేషన్‌నే కొనసాగించే ఛాన్స్ ఉంది. వెస్టిండీస్‌పై భారత్ ప్లేయింగ్ ఞ× (అంచనా): సంజూ సామ్‌సన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ / రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే / వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

Printed, Published and owned by Vakiti Ramesh, Printed Mani Raghava Printers #A-20, Vambay Colony, Hyderguda, Rajendra Nagar, Ranga Reddy Dist, Telangana. Published H.No.2-1-108/1, 2nd Floor, Upper pally, Rajendra Nagar, Ranga Reddy Dist.TG-48, Editor Vakiti Jyothi, Cell : 8008887362, RNI NO:TELTEL/2023/85625, Email-telanganakanukatelugudaily.com

CMYK CMYK